# సీసీ కెమెరాలే పట్టించాయి పోలీసుల చేతికి చిక్కిన ఘరానా దొంగలు





**ఇది కద నిజం చార్మినార్, డిసెంబర్ 5 :**
ఇంటి కొనుగోళ్ల కోసం దాచిన నగదును ఓ కపధకం ప్రకారం లూటీ చేసి పారిపోయిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం మీరాచౌక్ ఏసీపీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శ్యాం సుందర్ నిందితుల వివరాలను వెల్లడించారు. భవానీనగర్ పోలీస్టేస్టేషన్ పరిధిలోని తలాబ్కట్టా ప్రాంతంలో నివసించే సయ్యద్ ఇర్ఫాన్ అలియాస్ సయ్యద్ ఇర్ఫాన్ మోహినుద్దీన్ (30) కారు డ్రైవర్ పని చేస్తుంటాడు. ఇదే పోలీస్ స్టేషన్లో పాత నేరస్తునిగా కొనసాగుతున్నాడు. అదే ప్రాంతంలో నివసించే ముదస్సీర్అలాహి అలియాస్ షేక్ సాహిల్ అలియాస్ సాహిల్ ఇద్దరు స్నేహితులు. తలాబ్కట్టా ప్రాంతంలో నివసించే బిహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ జాహిద్ (37) స్థానికంగా గాజుల వ్యాపారం కొనసాగిస్తున్నాడు. బిహార్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి స్థానికంగా ఓ ఇంటిని కొనుగోళ్లు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ విషయాన్ని మహమ్మద్ జాహిద్ గుర్తించాడు. లోకల్ ప్రాంతంలో ఇంటిని కొనుగోళ్లు చేయాలంటే లక్షలాది రూపాయలతో కూడుకున్నది మరి అంత నగదు ఎలా? అంటూ భాదితుని వద్ద వివరాలు ఆరా తీశాడు. దానికి తగిన విధంగా సన్నద్ధంగానే ఉన్నట్లు భాదిదతుడు సొంత రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడంతో తన ఆలోచనలను భాదితుడు పంచుకున్నాడు. దీంతో మహ్మమద్ జాహిద్ దుర్భిద్ది పుట్టింది. ఎలాగైన భాదితుని వద్ద నున్న నగదును కాజేయాలని ప్లాన్ వేసుకున్నాడు. దీనికోసం భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితునిగా కొనసాగుతున్న సయ్యద్ ఇర్ఫాన్ను కలిసి తన పథకాన్ని వివరించాడు. వెంటనే స్పందించిన సయ్యద్ ఇర్ఫాన్ తన స్నేహితుడైన ముదస్సీర్ను కలిసి పథకాన్ని వివరించాడు. జాహిద్ అందించిన సమచారంతో భాదితుని కుటుంబ సభ్యుల వివరాలను సైతం తెలుసుకున్నారు. భాదితుని భార్య ప్రసవం కోసం తన తల్లిగారింటికి చేరుకుందనే విషయాన్ని గుర్తించారు. ఇదే చోరీకి అనువైన సమయమని భావించిన నిందితుఉల వెంటనే తన ప్లాను అమలు పర్చారు...పోలీసులకు చిక్కకుండా జాగ్రత్తలు : భాదితుని ఇంట్లోచోరీ చేసిన తరువాత ఎలాంటి క్లూస్ లేకుండా ముందస్తుగా నిందితులు జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకోసం ముందస్తుగా సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ అమర్చారో గుర్తించారు. పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఒకటి భాదితుని ఇంటి సమీపంలో ఉన్నట్లు గుర్తించిన నిందితులు దాని దిశ మార్చేక్రమంలో ఓ రోజు తెల్లవారు జామున అక్కడి చేరుకుని రాయితో సీసీ కెమెరాను పలు మార్లు కొట్టి దాని దిశను మార్చివేశారు. 40 లక్షలతో పరారీ నిందితులు వేసుకున్న పధకం ప్రకారం గత నెల 30వ తేదిన భాదితుని ఇంటికి తెల్లవారు జామున 5830 గంటల సమయంలో చేరుకున్న నిందితులు తలుపు తడుతూ ఇంట్లోకి ప్రవేశించారు. వెంట తెచ్చుకున్న కత్తితో భాదితునిపై దాడి చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. నగదు ఎక్కడ దాచావంటూ భాదితున్ని ప్రశ్నిస్తూ భయపెట్టారు. ప్రాణభయంతో నగదు దాచి ప్రాంతాన్ని చూపెట్టడంతో అక్కడి నుండి 40 లక్షల న గదును భాదితుని ద్విచక్ర వాహనాన్ని, సెల్ఫోన్ను తీసుకుని అక్కడి నుండి పారిపోయారు. అక్కడి నుండి బయటపడిన నిందితులు ఆ నగదును మైలార్దేవ్పల్లి ప్రాంతానికి చెందిన అబ్దుల్ రెహ్మాన్కు 20 లక్షలు అందించి భద్రపర్చమని సూచించారు. మరో 20 లక్షల్లో 5 లక్షలను జాహిద్కు తన వాటగా అందించారు. మరో 15 లక్షలను ఇర్ఫాన్ మదస్సీర్ లు పంచుకున్నారు.

పట్టించింది సీసీ కెమెరాలే ? నిందితులు ఎంత ప్లాన్ చేసినా పట్టించింది దిశ మార్చుకున్న సీసీ కెమెరాలనేనని ఏసీపీ శ్యాంసుందర్ తెలిపారు. నిందితులు వెళ్లిన మార్గంలో దాదాపు 248 సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న క్రమంలో సరైన పుటేజీ లభించక పోవడంతో పోలీసుల దర్యాప్తులో కొంత అనిశ్చితి నెలకొందన్నారు. అసలు దిశ మారిన సీసీ కెమెరా అలా ఎందురు మారిందనే కోణంలో పరిశీన చేస్తే తెల్లవారు జామున రాయి విసురుతూ సీసీ కెమెరాలను కొట్టినట్లు..పట్టించింది సీసీ కెమెరాలే : నిందితులు ఎంత ప్లాన్ చేసినా పట్టించింది దిశ మార్చుకున్న సీసీ కెమెరాలనేనని ఏసీపీ శ్యాంసుందర్ తెలిపారు. నిందితులు వెళ్లిన మార్గంలో దాదాపు 248 సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న క్రమంలో సరైన పుటేజీ లభించక పోవడంతో పోలీసుల దర్యాప్తులో కొంత అనిశ్చితి నెలకొందన్నారు. అసలు దిశ మారిన సీసీ కెమెరా అలా ఎందురు మారిందనే కోణంలో పరిశీన చేస్తే తెల్లవారు జామున రాయి విసురుతూ సీసీ కెమెరాలను కొట్టినట్లు గుర్తించామని ఏసీపీ తెలిపారు. అనుమానితుగా అతన్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో దోపిడి ఘటన వెల్లడించినట్లు తెలిపారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడంతో చేసిన నేరాన్ని అంగీకరించారని తెలిపారు. నిందితుల వద్ద నుండి 34లక్షల 66 వేలను స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భవానీనగర్ ఇన్స్పెక్టర్ బాలస్వామితోపాటు టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి, రెయిన్బజార్, మీరాచౌక్ పోలీస్ స్టేషన్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్లు నయిముద్దీన్, పాపయ్య, ఎస్సైలు శ్రీకాంత్ తర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక స్కూల్లో ఘనంగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0



కుక్కునూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (%భావీ%) 3.0 శ్లోక కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా జరిగింది. స్కూల్ కరస్పాండెంట్లు మాదినేని శ్రీనివాస్ పిచ్చుక మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మెగా %భావీ%లో పిల్లలు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో కరస్పాండెంట్లు మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా తల్లిదండ్రులకి ఉపాధ్యాయులకు పిల్లల విద్యకు సంబంధించి దగ్గర సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. అలాగే విద్యలో పిల్లలు ఏ స్థాయిలో చదువుకుంటున్నారో తెలుసుకోవచ్చున్న ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# "అయ్యప్ప స్వామి దర్శనం జీవితంలో మరచిపోలేని దైవానుభూతి" సాబాధ విజయ్ కుమార్ గురుస్వామి



**ఇది కాద నిజం, అత్తాపూర్:**
"43 రోజుల మండల దీక్ష ఎంతో పవిత్రమైన కాలం. భగవాన్ అయ్యప్ప స్వామిని స్మరించుకుంటూ ప్రతి రోజు నియమాలు పాటించడం వల్ల మనసులో అపారమైన శాంతి కలిగింది. శబరిమలై చేరుకుని స్వామివారి అలంకార దర్శనం జరిగిన క్షణం మాటల్లో చెప్పలేనంత పరమానందం ప్రసాదించింది. ఆ క్షణం నా జీవితంలో ఒక మహత్తర దైవానుభూతి లాంటిది. ఈ లోకంలోని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని 'సర్వేజనా సుఖినో భవంతు' అని అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రార్థించాం" అని సాబాధ విజయ్ కుమార్ గురుస్వామి అన్నారు. ఆయనతో కలిసి హైదర్గూడకు చెందిన కొలన్ వరద రాజు రెడ్డి గురుస్వామి , పెంటల సుధాకర్ రెడ్డి గురుస్వామి, కొలన్ జై రాజ్ రెడ్డి గురుస్వామి, సులిగె దేవేందర్, లక్ష్మణ్ తదితర గురుస్వాములు దీక్షను సంపూర్ణ శ్రద్ధతో ఆచరించారు. మండలదీక్షలో భక్తులు ప్రతిరోజూ బ్రహ్మముహూర్తంలో పూజలు, భజనలు వంటి ఆచారాలను పాటించారు. 43 రోజులు పూర్తికావడంతో అందరూ కలిసి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప భక్తి ఉత్సాహంతో శబరిమలకు బయలుదేరారు. "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ గంభీరంగా మ్రోగిన నినాదాలతో పరిసరాలు భక్తిరసమయంగా మారాయి. కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నాక భక్తులంతా ఓ అద్భుతమైన ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించినట్టు తెలిపారు. స్వామివారి కృపతో యాత్ర ఎంతో సాఫల్యంగా ముగిసిందని పాల్గొన్న గురుస్వాములు పేర్కొన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో తమ కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం సుఖశాంతులతో ఉండాలని అందరూ ఆకాంక్షించారు.

# పంచాయితీ కార్యదర్శులు ఇకపై పని నుంచి తప్పించుకోవడం కుదరదు




**ఇది కద నిజం, విజయవాడ :**
గ్రామ సచివాలయాల్లో డీడీఓలుగా ఉంటున్న పంచాయితీ కార్యదర్శులు ఇకపై పని నుంచి తప్పించుకోవడం కుదరదు. ఈ మేరకు గ్రామ వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ అయినటువంటి శివ ప్రసాద్ గారు సర్క్యులర్ను విడుదల చేశారు. ఆ సర్క్యులర్లో ఉన్న వివరాల ప్రకారం పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 1 నుంచి పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 4 వరకు ఉన్న కొందరు అధికారులు మరియు కొంతమంది విఆర్ఓలు పెన్షన్ల పంపిణీ విషయంలోనూ ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విషయంలోనూ వర్క్ చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని, ఇకపై అలా జరగకుండా చూసుకోవాలని కలెక్టర్లకు, %+టాబో% జిల్లా ఆఫీసర్లకు, జిల్లా %నూణ%లకు, ఇతర జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ ఆదేశాలు వంద శాతం అమలయ్యేలా చూడాలని సూచించారు. పలు గ్రామ సచివాలయాల్లో డీడీఓలుగా ఉంటున్న పంచాయితీ కార్యదర్శులు జీతాలు పెట్టేది వారే కాబట్టి పలు రకాల పనుల విషయంలో సచివాలయ ఉద్యోగులు అందరికీ ఆదేశాలు జారీ చేస్తూ వారు మాత్రం సదరు పని నుంచి తప్పించుకుంటున్నారు. దీని వల్ల తక్కువ మందిపైన ఎక్కువ పని ఒత్తిడి పడి సదరు సచివాలయ ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాక ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపడుతున్న పలు పనులు, సర్వేలు ఎప్పుటికప్పుడు పెండింగ్లోనే ఉంటున్నాయి. ఈ కారణంతో ప్రభుత్వం అనుకుంటున్నంత త్వరగా పనులు పూర్తి అవ్వని పరిస్థితిలో త్వరతగతిన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేకపోతుంది, తద్వారా ఈ మేరకు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీల్డ్ లెవల్లో ఈ ఇబ్బందిని ఎప్పటి నుంచో ఎదుర్కొంటున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు సదరు విషయాన్ని ప్రభుత్వానికి విన్నవించుకునే అవకాశం దొరక్కా సతమతమవుతూ ఎలాగొలా నెట్టుకుంటూ వస్తున్నారు, తాజా ఉత్తర్వులతో ఇకపై అందరికీ పని, సమానమైన పని అనే నినాదం అమలు అయ్యే మార్గం కనిపించిందని సంతోషిస్తున్నారు. ఈ ఉత్తర్వుల విషయంలో పలువురు గ్రామ సచివాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ తమ ఇబ్బందిని అర్థం చేసుకుని తగిన విధంగా సర్క్యులర్ రిలీజ్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

# ఇక మోసాలకు ముగింపు.. కాంగ్రెస్ హామీలను నిలబెట్టాలి!

**రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపుమేరకు మహాధర్నాను విజయవంతం చేయాలని కోరిన అత్తాపూర్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్**



**ఇది కద నిజం,అత్తాపూర్:**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపుమేరకు మే 7, 2025 ఉదయం 9 గంటలకు ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాను ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అత్తాపూర్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా సులిగే వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ రథసారథి "రామచందర్ రావు పిలుపుకు స్పందిస్తూ ప్రతి కార్యకర్త ఈ మహాధర్నాలో పాల్గొనాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ఇప్పుడు కేవలం మాటలుగానే మిగిలిపోయాయి. రైతులు, యువత, మహిళలు ప్రతి వర్గం నిరాశలో ఉంది. ఇక మోసాలకు ముగింపు చెప్పాల్సిన సమయం వచ్చింది" అని ఆయన అన్నారు. ప్రజల హక్కుల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ మహాధర్నా కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయించడానికి ప్రజలు ఒకటై నిలబడాల్సిన సమయం ఇది" అని వెంకటేష్ స్పష్టం చేశారు. ఈ మహాధర్నాను భారీ విజయంగా మార్చి, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం వినేలా చేస్తుందని ఈ సందర్భంగా అత్తాపూర్ బీజేపీ అధ్యక్షులు వెంకటేష్ హితవు పలికారు.

# బాలానగర్ పోలీసుల నాకా బంధీ, రూ. లక్షకు పైగా చలాన్లు వసూలు 19 వాహనాలు సీజ్



**ఇది కద నిజం:**
రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నాకా బంధీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాత గుడి ప్రాంతాలలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు నాకాబందీ చేపట్టారు.

### ముమ్మర తనిఖీలు... పెద్ద సంఖ్యలో పోలీసులు:

ఈ స్పెషల్ డ్రైవ్లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా 60 మందికి పైగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు.

### రూ. 1,04,095/- చలాన్లు వసూలు:

ఈ స్పెషల్ డ్రైవ్లో బాలానగర్ పోలీసులు మొత్తం 643 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 79 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ల రూపంలో రూ. 1,04,095/- వసూలు చేసినట్లు సీఐ నరసింహా రాజు తెలిపారు. తనిఖీ చేసిన వాహనాల్లో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అంతేకాక, సరైన పత్రాలు లేని 19 వాహనాలను జప్తు చేసినట్లు సీఐ వెల్లడించారు.

### భవిష్యత్తులోనూ కొనసాగుతాయి:

అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం: పోతురాజు సుధీర్



**ఇది కద నిజం, వికారాబాద్:** అధికారికంగా జరపాల్సిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఇది దివ్యాంగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోతురాజు సుధీర్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రికి సోయి లేదు, మంత్రులకు సోయి లేదు కనీసం అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఇది దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీసే చర్య" అని అన్నారు. తెలంగాణ ఏర్పడే ముందు దివ్యాంగుల పెన్షన్ రూ.500 మాత్రమే ఉండగా, కేసీఆర్ సీఎం అయ్యాక వారి ఇబ్బందులు అర్థం చేసుకుని పెన్షన్‌ను రూ.4,000కి పెంచి దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన గుర్తు చేశారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీలన్నీ ఇప్పుడు మాటలుగానే మిగిలిపోయాయని సుధీర్ మండిపడ్డారు."దివ్యాంగులకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. వివాహిత కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. పెన్షన్‌ను రూ.4,000 నుంచి రూ.6,000 చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.దివ్యాంగుల జనాభా ఓటు బ్యాంకు రాష్ట్రంలో చాలా పెద్దదని గుర్తుచేసిన ఆయన, రిజర్వేషన్ల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిరంతరం పోరాటాలు కొనసాగుతున్నాయని చెప్పారు."ప్రతి దివ్యాంగుడు, వారి కుటుంబ సభ్యులు, నాయకులు %-% అందరికీ నా మనవి%ొ% ఇప్పుడు అయినా కళ్లను తెరవాలి. మన హక్కులను రక్షించుకునే దిశగా మనమంతా ఐక్యంగా ఉండాలి" అని పోతురాజు సుధీర్ పిలుపునిచ్చారు.

# సామాజిక సమరసతతే అభివృద్ధి పునాది మాజీ సీఎం కేసీఆర్





**ఇది కద నిజం,** గ్రామాల్లో అణగారిన వర్గాలు ఇంకా కొన్ని సామాజిక రుగ్మతలకు గురవుతున్నాయని, అందుకు గ్రామ నాయకులు బాధ్యతగా ముందుకు రావాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) అన్నారు.ఎర్రవల్లి మరియు నరసన్నపేట గ్రామాలకు చెందిన నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "గ్రామాల్లో ఎవరినీ చిన్నచూపు చూడకుండా, అందరూ ఒకటే అన్న భావనతో సమరసతను పెంపొందించాలి" అని సూచించారు.మహిళల పొదుపు పథకాలను ప్రోత్సహిస్తే గ్రామీణ స్థాయిలో ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరుగుతుందని,త్రాగునీరు, సాగునీరు వినియోగం పట్ల గ్రామాలు జాగ్రత్తలు తీసుకుని వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని,ప్రభుత్వ పథకాలతో పాటు గ్రామ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే అద్భుతాలు సాధ్యమవుతాయి అన్నారు.
గ్రామాల్లో ప్రతి విషయాన్ని చర్చించుకుంటూ ముందుకు వెళ్లితే సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయని, కొద్దిమంది చేతిలో నిర్ణయాధికారం కేంద్రీకృతం అయితే సమస్యలు పెరుగుతాయని ఆయన హెచ్చరించారు.విద్యాభివృద్ధి నుండి సంక్షేమ కమిటీల ఏర్పాటు వరకు ప్రతి అంశంలో గ్రామాలు ముందడుగు వేయాలని కేసీఆర్ సూచించారు. "కుల, వర్గ భేదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా వ్యక్తి అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు కవిత రామ్మోహన్ రెడ్డి, బాల్ నరసయ్య, మాజీ సర్పంచ్ భాగ్య బాలరాజ్, నాయకులు బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో డంపింగ్ యార్డ్ సమస్యపై ఎంపి ఈటెల రాజేందర్ గళం

- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై శుక్రవారం పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ శ్రీ ఈటల రాజేందర్
- డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే దుర్వాసన, కీటకాల వల్ల అనారోగ్యంతో స్థానిక ప్రజలు..



**ఇది కద నిజం,** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై నేడు పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ శ్రీ ఈటల రాజేందర్. 40 లక్షల ఓటర్లతో 70 లక్షల జనాభా కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ లోని జవహర్ నగర్ లో 40 ఏండ్ల కిందట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు అప్పుడు ఒకటి రెండు చెత్త వాహనాలు వచ్చి చెత్త వేసేవి కానీ ఇవాళ 10వేల టన్నుల చెత్తను ఒకే చోట వేస్తున్నారు. 30 కి.మీ. చుట్టూ అక్కడ నివసిస్తున్న లక్షల మంది ప్రజలు డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, కీటకాల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఒకే చోట ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఉండొద్దని 1.5 కోట్ల జనాభా ఉన్నా హైదరాబాద్ నగరంలో నాలుగు మూలల డంపిగ్ యార్డులు ఏర్పాటు చేయాలని 2017 నుండి చాలాసార్లు చెన్నైలో ఉన్న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. అయినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూపలేదు. గౌరవ పర్యావరణ శాఖ మంత్రి ఈ సమస్యను వారి దృష్టిలో పెట్టుకొని ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును త్వరగా అమలు చేసి మా జవహర్ నగర్, చుట్టూ ప్రాంతాల ప్రజలను ఈ సమస్య నుండి దూరం చేయాలని వేడుకుంటున్నాను అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

# అమెరికా బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఇద్దరు తెలుగు విద్యార్థుల దుర్మరణం



**ఇది కద నిజం, బర్మింగ్‌హామ్ (అమెరికా):** అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో శనివారం ఉదయం జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. బర్మింగ్‌హామ్‌లోని ఒక అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో మంటలు చెలరేగడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ అపార్ట్‌మెంట్‌లో పది మందికిపైగా తెలుగు విద్యార్థులు నివసిస్తున్నారు. రాత్రి వేళలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అపార్ట్‌మెంట్ మొత్తాన్ని ఘాటైన పొగ కమ్మేసింది. విద్యార్థులు ఉక్కిరిబిక్కిరై భయంతో బయటకు పరుగులు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ, కొంతమంది లోపలే చిక్కుకుపోయారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని లోపల చిక్కుకున్న 13 మంది విద్యార్థులను బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషాదంగా ఉండడంతో వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ చివరికి ప్రాణాలు కోల్పోయారు. వారిలో హైదరాబాద్‌కు చెందిన ఉడుముల సహజ రెడ్డి,మరో విద్యార్థి కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి.ఈ ఇద్దరూ ఉన్నత విద్య అభ్యసిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల మృతి వార్తతో వారి కుటుంబాల్లో విషాదం అలముకుంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు అమెరికా అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నాళ్ళు ఎన్నేళ్లు ఈ వివక్ష చిప్పల యాదగిరి



**ఇది కద నిజం,** దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాట్లాడుతూ ఈరోజు హైదరాబాద్ లో ఈశ్వరా చారి అనే యువకుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన చెంది న యువకుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి ఆ యువకున్ని వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించారు చికిచ్చ పొందుతూ బహుజన బిడ్డ ఈశ్వరచారి మరణించారు ఓ బీసీ ఇకనైనా మేలుకో అన్నారు. అలాగే రెండు రోజుల క్రితం నల్గొండ జిల్లా యల్లమ్మగూడెం లో బి సి బిడ్డ యాదవ కులస్తుడు యాదగిరి పైన అగ్రవర్ణ కులాల దాడిని ఖండిస్తున్నాం యల్లమ్మగూడా సర్పంచ్ స్థానానికి జనరల్ మహిళా రిజర్వేషన్ రావడంతో యాదగిరి యాదవ్ తన భార్య నాగలక్ష్మి తో నామినేషన్ వేపించ గా సందీప్ రెడ్డి అనే వ్యక్తి అతని అనుచరులతో జనరల్ స్థానంలో బీసీ వి ఎట్లా పోటీ చేస్తావురా రెడ్డి లే పోటీ చేయాలి. అంటూ అతని పైన దాడిచేసి కిడ్నప్ చేసి హింసకు గురి చేసారు. యాదగిరి యాదవ్ కి సందీప్ రెడ్డి మూత్రం తాగిపివ్వడం అంటే చాలా దారుణం దాడులు చేయడం సిగ్గు చేటు వెంటనే దాడికి పాలుపడినా సందీప్ రెడ్డి %డ% గ్యాంగ్ ని వెంటనే అరెస్ట్ చేసి మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుని కి న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# నర్కుడా గ్రామ సర్పంచ్‌గా శేఖర్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ఇది కద నిజం, శంషాబాద్, నర్కుడా గ్రామం:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నర్కుడా గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి శేఖర్ యాదవ్ తరపున ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, అధికారంలో ఉన్న నేతలను గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "ఎన్నికలు రాగానే హడావిడి చేసే నాయకులు చాలామంది కనిపిస్తారు. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండి పనిచేసే నేతలకు ఓటు వేయాలి. శేఖర్ యాదవ్ సేవాభావం ఉన్న నాయకుడు. ఆయనను గెలిపిస్తే నర్కుడా గ్రామంలో అభివృద్ధి మరింతగా జరుగుతుంది" అని అన్నారు.ఈ నెల 11వ తేదీన ఉంగరం గుర్తుపై ఓటు వేసి శేఖర్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధి కోసం ఈ ఎన్నిక కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుమార్, జలపల్లి నరేందర్, వినోద్, శ్రీనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్టస్థాయి కోకో పోటీలకు ఎంపికైన అక్షర



**ఇది కద నిజం,** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న క్యాసారం గ్రామానికి చెందిన చెట్కూరి అక్షర ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైంది. 6-12-2025 నుండి 8-12-2025 సికింద్రాబాద్ వెస్లీ జూనియర్ కాలేజ్ నందు జరిగే రాష్ట్రస్థాయ ఎస్ జి ఎఫ్ అండర్ 19 కోకో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు షాహిన్ సుల్తానా తెలిపారు. ఎస్ జి ఎఫ్ అండర్ 19 కోకో పోటీలకు ఎంపికైన చెట్కూరి అక్షరను, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ ను ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ అండర్ 19 కోకో పోటీలకు ఎంపికైన చెట్కూరి అక్షరను ప్రత్యేకంగా అభినందిస్తూ విద్యార్థినిలు చెట్కూరి అక్షరను ఆదర్శంగా తీసుకొని, విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.

# టీజేయు జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి



**ఇది కద నిజం,** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, టీజేయు జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి%-%బాలమణి దంపతులకు వివాహ వార్షికోత్సవ శు భాకాంక్షలను తెలిపారు. దంపతులను ప్రత్యేకంగా కలిసి అభినందించిన ఆయన, జర్నలిజం వృత్తిలో కుటుంబ బలం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన బింగి స్వామి, జర్నలిస్టులు ప్రతిరోజూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని, అలాంటి సేవా వృత్తిలో ఉన్న వారికి కుటుంబ సభ్యుల అండ ఎంతో అవసరమని అన్నారు. మరాఠీ కృష్ణమూర్తి జర్నలిస్టు సమాజం కోసం కృషి చేస్తూ, నిబద్ధతతో పని చేస్తున్న నాయకుడని, జిల్లా జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని తెలిపారు.భవిష్యత్తులో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యం, ఆనందం దంపతులు పొందాలని ఆకాంక్షించిన బింగి స్వామి, జర్నలిస్టు కుటుంబాలు పరస్పరం అండగా ఉంటేనే సంఘం బలపడుతుందని పేర్కొన్నారు.దంపతులు తమపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు.